# వృత్తి ధర్మం

## పాలగిరి వేణు

నా కెందుకో విసుగ్గా వుంది... బద్ధకంగా కూడాను.

"రాజమ్మా ! ఇంకెంత మంది వున్నారు ?" అంటూ కుర్చీలోనికి జారా విశ్రాంతి కోసం... ఒళ్లు విరుచుకున్నాను.

"పది మంది దాకా వున్నారయ్యా !"... అంది రాజమ్మ గుమ్మం దగ్గర నిలబడి 'కర్టెన్' తొలగించి చూస్తూ...

"సరే ! రమ్మను..." అంటూ లేని ఓపికను తెచ్చుకున్నాను.

"ఇందాక కాఫీ తెచ్చానయ్యా! యివ్వమంటారటండీ !"...

"ఫ్లాస్కులోనే వుంచావుగా... పేషంట్సను పంపించాక తీసుకుంటాను"

"అలాగేనయ్యా !"

"నమస్కారం డాక్టర్‌గారూ ! గుండె నొప్పి కొంచెం నెమ్మదించింది" అంటూ సుందర రామయ్య నా ఎదురుగ్గా వున్న కుర్చీలో కూచున్నాడు. కులాసాగా కనిపించాడు.

"నే చెప్పలేదండీ! మీరు మరీ కంగారు పడిపోయారు. నే చెప్పిన మందులు ఇంకో నెల విడవకుండా వుచ్చుకుంటే గుండె నొప్పి యీ జన్మలో యికరాదు. పొరపాటున సిగరెట్లు మళ్ళీ మొదలెట్టారు! జాగ్రత్త...ఒక్క నిముషం ఆ బల్లమీద పడుకోండి" అంటూ స్టెతాస్కోపు అందుకునికుర్చీలోంచి లేచాను. సుందరరామయ్యను పరీక్షించాను అన్ని విధాల... 'ఎక్సరే' కోసం రాసిచ్చాను. ఇచ్చిన డబ్బుకు రసీదు యిచ్చాను. సుందరరామయ్య మరోసారి నమస్కారం సమర్పించి శెలవు తీసుకున్నాడు

"రాజమ్మా ! కాఫీ యివ్వు" దాహం వేదు. ఎంతో అలసటగా వుంది సిగరెట్‌ను వెలిగించాను. సుందరరామయ్యలాంటి వాళ్ళకు 'పొగ తాగటం నిషిద్ధం' అని శాసించగలను గాని నాకు నేనే ఓడిపోయాను.

కాఫీ తాగాను కొంచెం 'యీజీ'గా వుంది.

"దండాలండీ ! బాబుగారూ !!"

తలెత్తి చూశాను. మాకు పాలుపోసే కనకమ్మ. డొక్కలా వుంటుంది అయినా అరవై ఏళ్ళు దాటాయి. ఒంట్లో నీరసం బలహీనత అంటూ ఏకరువు పెడుతుంది ఆమెకు ఏలాంటి పరీక్షలు అవసరం లేదు వారం రోజులకు సరిపోయే 'బికాస్' ట్యాబ్‌లెట్స్ రాసిచ్చి, మంచి ఆహారం తీసుకొమ్మని చెప్పాను. కనకమ్మ ఎంతో తృప్తిగా వెళ్ళిపోయింది ఆమె దగ్గర నేను డబ్బు పుచ్చుకోను. పుచ్చుకుంటే నీళ్ళల్లో పాలు కలుస్తాయి. పాల డబ్బు మాత్రం మొదటి తేదీకే ఠంచనుగా వసూలుచేస్తుంది తను మాత్రం...

"గుడ్ మార్నింగ్ డాక్టర్ !" అంటూ ఓ పాతికేళ్ళ స్త్రీ 'కర్టెన' తొలగించుకుంటూ లోనికి వచ్చింది. ఆమె వెనుక ఓ యువకుడు వచ్చాడు. అతడు ఎంతో బలహీనంగా వున్నాడు... పీక్కుపోయిన మొహం బిరుసుగా పెరిగిన గడ్డంలో దాక్కొని వుంది... బాగా లోతుకుపోయిన కళ్ళు... కళ్ళ క్రింద దట్టమైన నల్లటి చారికలు

"కూచోమ్మా !" అంటూ కుర్చీ చూపించాను. ప్రక్క కుర్చీలో ఆ యువకుడు కూచుని భారంగా కళ్లు మూసుకున్నాడు.

"ఇతడు మా తమ్ముడు డాక్టర్‌గారూ !" "ఆస్మా".తో బాధపడుతున్నాడు... ఒకసారి పరీక్ష చేయండి" ఎంతో వినయంగా చెప్పింది

**ఆమె అందంగావుంది. ఆ అందంవెనుక పరిశుభ్రత, పవిత్రత ఆమెలో వున్నాయి. ఆమె ప్రవర్తన, ఎంతో వున్నతంగా నాగుండెల్లో చోటు చేసుకుంది. నిజం చెప్పాలంటే మా పెద్దమ్మాయి ఈమెలాగానేవుండేది.**

ఆవిడ పాతికేళ్ళు దాటినా ముఖంలో కనిపించే అమాయకత్వం, లేతదనం నన్ను ఎంతో ఆకర్షించాయి. ఆమెను చూస్తుంటే నాకు గౌరవ భావన కల్గింది.

"రా బాబూ !" అంటూ ఎత్తు బల్లను చూపించాను... ఆ యువకుడు పడుకున్నాడు, "హార్ట్ బీట్" చూశాను.'పల్స్‌రేట్' బి పి. చెక్ చేశాను. పొత్తికడుపు నొక్కి 'లివర్' చూశాను.... హి యీజ్ ఆల్‌రైట్... బట్...

"మీరేం భయపడనవసరం లేదమ్మా ! 'బ్లడ్ టెస్ట్' చేయించాలి 'ఎక్సరే' కూడ తీయించాలి. 'రిజల్ట్స్' చూశాక గాని "ఆస్మా" అని తేల్చడం కష్టం. అంతవరకు ఈ మందులు వాడండి. అలర్జీ కోసం ఒక యింజక్షన్ యిస్తాను ఎల్లుండి 'రిపోర్ట్సు'తీసుకురావాలి మీరు ధైర్యంగా వుండండి అంతేచాలు" అంటూ ఎంతో అనునయంగా ఆమెకు మనోధైర్యాన్ని కలిగించాను.

'ప్రిస్క్రిప్షన్' రాసిచ్చాను... యువకుడికి యింజక్షను యిచ్చాను. రోజూ ఉదయం పాలు, గ్రుడ్లు తీసుకొమ్మని చెప్పాను.

"అల్లాగే డాక్టర్‌గారూ ! ఫీజు ఎంతివ్వమంటారు ?"

"ఫీజు కేముంది అమ్మా! జబ్బుతగ్గాక యివ్వండి"

"అలా వద్దండి" అంటూ తన పర్సులోంచి ఏభై రూపాయల నోటు బయటకు లాగి నా బల్లమీద వుంచింది. 'ఫీజు' సరిపోయేలా డబ్బు తీసుకుని మిగతా చిల్లర నోట్లు ఆమెకు యిచ్చాను.

"ఎల్లుండి 'రిపోర్ట్సు' తీసుకునివస్తాం డాక్టర్ గారూ! శెలవ్ మరి..." అంటూ లేచింది...

"అమ్మా! ఈ వూళ్ళోనే వుంటున్నారా? మిమ్మల్ని ఎప్పుడూ చూడలేదు..."

"అవునండి...మాది భీమడోలు...ఈ వూరి కొచ్చి మూణ్ణెళ్ళయింది..."

"ఉద్యోగం చేస్తున్నారా మీ వారు...?" మరీ 'పర్సనల్'గా వెళ్తున్నానేమో?

"లేదండి...నా కింకా పెళ్ళికాలేదు...నేనే వుద్యోగం చేస్తున్నాను..." ఇక ముందుకుపోవడం సభ్యత కాదనిపించింది...


"మంచిదమ్మా!" అంటూ తలూపాను...

"వస్తామండీ!" అంటూ ఆమె...వెనగ్గా ఆ యువకుడు గది నుండి బయటకు వెళ్లారు...

ఆమె అందంగా వుంది...ఆ అందం వెనుక పరిశుభ్రత, పవిత్రత ఆమెలో వున్నాయి...ఆమె ప్రవర్తన....వున్న కొద్ది క్షణాల్లో ఎంతో వున్నతంగా నా గుండెల్లో చోటు చేసుకుంది...నిజం చెప్పాలంటే మా పెద్దమ్మాయి సుజాత యీమె లాగానే వుండేది.. సుజాత జీవించివుంటే యీమెను మమ్మాస్తులా పోరి వుండేది...అమాయ

కత్తాన్ని సూచించే వెడల్పాటి కళ్లు చాలు... తలుపు దగ్గర 'బూట్లు' చప్పుడయితే తిరిగి చూశాను...భాస్కర్రావు...అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్...నా ముఖ్య స్నేహితుడు...

"రావోయ్! రా! చాల రోజులకు వచ్చావ్! రాజమ్మా! ఫ్లాస్కులోంచి కాఫీ తీసి పట్రా... ఏంటోయ్! విశేషాలు...విశాల, పిల్లలు క్షేమమే



కదా?..." అంటూ భాస్కర్రావును ఆహ్వానిస్తూనే క్షేమ సమాచారాలను అడిగాను.

"క్షేమంగా లేకిపోతే నీ దగ్గరకు పరుగెత్తు కొచ్చే వాళ్లగా..."అంటూ కుర్చీలో కూచున్నాడు భాస్కర్రావు...కూచోడంలో ఎంతో హుందా రాజసం కన్పించాయి నాకు.

"యామై డిస్టర్బింగ్ యూ..." అంటూ సిగరెట్ వెలిగించాడు భాస్కరావు...

"నాట్ అటాల్"

రాజమ్మ కాఫీ అందించింది... 'సిప్'చేస్తూ "నేను నీ దగ్గరకుఒక ముఖ్యమైన పనిమీద వచ్చానోయ్! ముందు నీ పేషంట్స్‌ని చూసి పంపేయ్! వివరంగా మాట్లాడుకోవాలి... ఏమంటావ్?" అన్నాడు భాస్కరరావు...

నా వెనకే గదిలో కూచోమన్నాను... ఎ. సి. 'ఆన్' చేయమని చెప్పాను రాజమ్మతో... లేటేస్ట్ మ్యాగజైన్స్ లోనికి పంపించాను.

భాస్కరరావు గదిలోనికి బయట మబ్బు పిండుకుని వుండడంతో ఎండ వుధృతంగాలేదు... గాలి మాత్రం రావటంలేదు... 'ఫ్యాను' స్పీడ్ పెంచాను...

మొత్తం 'పేషంట్స్' ను చూసేసరికి యింకో అరగంట గడిచింది...

'డిస్పెన్సరీ' మూశాను... రాజమ్మ వెళ్ళిపోయింది....

ఆ గదిలో భాస్కరరావు శుభ్రంగా గురక పెట్టి నిద్దరోతున్నాడు...సోఫాలో కూచునే... తలుపు చప్పుడుకీ వులిక్కిపడి లేచి కూచున్నాడు...

"పేషంట్స్ అందరూ వెళ్ళిపోయారా..."

"వెళ్ళిపోయారు... డిస్పెన్సరీ కూడ 'క్లోజ్' చేశాను..."

"చాల సంతోషం... అనవసరంగా నీకు 'ట్రబుల్' యిస్తున్నానేమో ?"

"మనిద్దరి మధ్య 'ట్రబుల్' అనే మాటకు విలువ ఏమిటి ? చెప్పు... ఇందాక ఏదో ముఖ్యమైన పని అన్నావ్..."

"ఏంలేదూ ! మన శ్రీనాథ్ తెలుసుకదా..."

మీ తమ్ముడేగా... 'స్టేట్స్' లో వుంటున్నాడు... రేపు నెల్లో వస్తున్నాడని చెప్పావ్... ఏమయిందేమిటి ?"

"రేపునెల్లో ఎలాగూ వస్తున్నాడని పనిలో పనిగా పెళ్ళికూడ చేసేద్దామని వుంది... అందుకు వాడు కూడ అంగీకరించాడు మరి..."

"మరికేం ?"

"రామగోపాలావుగారా అమ్మాయిని చూశామని చెప్పాను కదా!"

"ఆ! అవును అమ్మాయికూడ బావుంటుంది కూడాను"

"చిన్న చిక్కొచ్చిపడింది యిచ్చిపుచ్చుకోవటాలదగ్గర..."

"ఐమీన్ దారీ..."

"దారీకాదు లాంఛనాలు"

"సరేలే! ఏదను తేనేం? చెప్పు మరి"

వాళ్ళు లాంఛనాల రూపంగా మూడు లక్షలు ఇస్తామన్నారు. కానీ రామగోపాలావుగారి అన్నయ్య విజయగోపాలావుగారు వాళ్ళమ్మాయిని చేసుకుంటే నాల్గు లక్షలు ప్లస్ హిమాయత్ నగర్ నడిబొడ్డునవుండే వెయ్యి గజాల 'ప్లాట్' యిస్తామంటున్నారు..."

"ఇంకేం మరి..."

"విజయ గోపాలావుగారి అమ్మాయి బావుండదు..."

"నాకు తెలుసు... అంత డబ్బు వస్తున్నప్పుడు అమ్మాయి అందాన్ని ఏంచేసుకుంటాం"

నా మాటల్లోని వ్యంగ్యాన్ని పసికట్టలేదు భాస్కరావు... డబ్బుగురించి నానా గడ్డికరిచే మనిషి. ఏవేవో కేసులు తనమీద వుండటంతో ఎ.సి పి. గానే వుంటున్నాడు... లేకపోతే ఈపాటికి ఎస్. పి అయి వుండేవాడు. అతడి తోటి వారందరూ పెద్ద పెద్ద 'పొజీషన్స్'లోనే వుంటున్నారు మరి.

"అద నిజమేననుకో రామగోపాలావుగారి అమ్మాయి ఫొటోను శ్రీనాథ్‌కు పంపటం ఆ అమ్మాయి ఫొటో చూశాకనే ఎన్నో ఏళ్లుగా పెళ్ళి వాయిదా వేసుకుంటున్నవాడల్లే, ఒక్కసారిగా ఈ అమ్మాయినే చేస్తుంటానని ముహూర్తాలు వెంటనే పెట్టించమని 'కేబిల్' యిచ్చాడు. అందుకని నీదగ్గరకొచ్చాను"

నేనేం చేయాలో? ఈ విషయంలో నా పాత్ర ఏంటో? వెంటనే ఒక పట్టాన అర్థం కాలేదు. అర్థమయ్యేసరికి భాస్కరావే చెప్పేశాడు.

"ఏ లేదూ? నీవొక్కసారి రామగోపాలావుగారిదగ్గర కెళ్ళి వాళ్ళన్నయ్య విజయగోపాలావుగారు యిస్తామంటున్న లాంఛనాలుగురించి చెప్పాలి. రామగోపాలావుగారిని ఎలాగైనా ఒప్పించాలి. ఒక్కతే అమ్మాయి ముగ్గురు అబ్బాయిలమధ్య..."

రామగోపాలావుగారు నాకు చిరకాలంగా పరిచయం.... 'సివిల్ కాంట్రాక్ట్స్' చేసి బాగా సంపాదించారు...వాళ్ళ ఫ్యామిలీ లేడీ డాక్టర్ నేనే!

'రామగోపాలావుగారు అంత 'కట్నం'... సారీ! 'లాంఛనాలు' యిచ్చే స్థితిలో వున్నారంటావా?"

ఆయన సంగతి నాకు బాగా తెలుసు... సిమ్మెంట్ ఎంత 'బ్లాక్'లో అమ్మి ఎంత సంపాదించారో? లేని 'బ్రిడ్జి' సృష్టించి, దొంగ బిల్లు ద్వారా ఎంత డబ్బు కాజేశారో?...వివరాలు అన్నీ వున్నాయి నా దగ్గర...వాళ్ళబ్బాయిలకు ఎంతెంత 'కట్నం' పుచ్చుకున్నాడో చెప్పమంటావా?...."

"అఖ్ఖర్లేదు..."

"రామగోపాలావుగారు వూళ్ళో లేరు....ఇంటి పెత్తనమంతా వాళ్ళావిడదే...వీలు చూసుకుని నీవు వెళ్ళి విజయగోపాలావు సంగతి వాళ్ళావిడ చెవిలో ఒక్కసారి వూదితే బావుంటుంది..."

"అంటే! అటువైపు నుంచి నరుక్కు రావటమంటే యిదేనేమో"

"అవునవును..."అంటూ బిగ్గరగా నవ్వాడు భాస్కరావు...గొంతు పొలమారింది... 'ఫ్రిడ్జ్'లోంచి చల్లటి మంచి నీళ్ళిచ్చాను...నీళ్ళు తాగాక తేరుకున్నాడు.

"ఇక వెళ్ళొస్తాను...ఎలాగైనా పని జరిగేలా చూడు..." అంటూ సోఫాలో నుండి లేచాడు.

"మరి నా రాయబారం విఫలమయితే..."

"ఫరవాలేదు...ఎలాగైనా శ్రీనాథ్‌ను విజయగోపాలావుగారి అమ్మాయి సంబంధానికి అంగీకరించేలా చేస్తాను...ఆ ధైర్యం నాకుంది మరి."

నేను ఆశ్చర్యపోలేదు...భాస్కరావు సంగతి నాకు బాగా తెలుసు...ఎంతకైనా దిగజారే తత్వం...భాస్కరావు వీడ్కోలు యిచ్చేందుకు అతడి 'కారు'వరకు వెళ్ళాను. కారు 'స్టార్ట్' చేశాడు.



## మార్పు

అది సైన్స్ క్లాసు


"నీరు, మంచుగడ్డగా మారినప్పుడు గుర్తించదగ్గ ముఖ్యమైన మార్పు ఏమిట్రా?"

అడిగారు మాష్టారు కృష్ణని

"ధరలో మార్పు..." తక్కున చెప్పాడు కృష్ణ

-వి.హెచ్ ప్రసాదరావు (నిడుబ్రోలు)

మ్యాజిక్



"ఒక్క నిముషం...నేను నీ దగ్గరకు వచ్చే ముందుగా ఒక ఆవిడ వెంట ఓ కుర్రాణ్ణి నీ గది నుండి బయటకు రావటం చూశాను"


"అయితేనేం?"

"షి ఈజ్ ఎ బిచ్ పదిరోజుల క్రిందట నేను చేసిన 'రైడింగ్'లో దొరికింది. ఇల్లాంటివాళ్ళు నీ 'డిస్పెన్సరీ' కొస్తే నీ పరువు ప్రతిష్ట ఏమవు తాయో ఆలోచించు ఓకే సీయూ! రేపు సాయంకాలం మళ్ళీ కలుస్తాను" అంటూ ఆక్సిలేటర్ మీద కాళాలేడు భాస్కర్రావు. 'షాక్' తిన్నాను.

ఆమె వ్యభిచారిణియా? ఎంత ఉన్నతంగా వూహించుకున్నాను ఆమెలో కూతురు సుజాతనే వూహించుకున్నాను. అమాయకత్వం, పవిత్రత వెనుక యింత నీచమైన నీడలు వున్నాయా? ఆమె ప్రవర్తనలో నాకెలాంటి వెగటు ఏహ్య భావం కనిపించలేదా...ఎంత సౌమ్యంగా వుంది 'వ్యభిచారం' చేస్తోందంటే ఆమె కుటుంబం ఆర్థిక పరిస్థితి ఎలాంటిదో?... కాని...కాని...ఆమె ఎలాంటిదయితే నాకేం? రోగి జబ్బు నయం చేసుకోవాలని వస్తాడు... డాక్టరుగా ఆ జబ్బు నయంచేసి పంపడం నా ధర్మం... దానికి నేను 'ఫీజు' పుచ్చుకుంటూనేవున్నాను... పరువు... ప్రతిష్ట... అంటారూ? అవన్నీ నాకెందుకు? నావృత్తి ధర్మాన్ని పాటిస్తున్నాను చాలదా? అలా అయితే రామగోపాల్రావుగారి అమ్మాయికి యిప్పటికే రెండుసార్లు 'అబార్షన్లు' అయ్యాయని విజయగోపాల్రావుగారి అమ్మాయికి వాళ్ళ డ్రైవర్‌కు శారీరక సంబంధాలు వున్నాయని సుఖవ్యాధులతో బాధపడుతూందని నేను భాస్కర్రావుతో చెప్పానా? మరి నా వృత్తి ధర్మం నట్టేట్లో కలపలేను.

రామగోపాల్రావు గారింట్లో ఫోను మోగుతోంది ఎవరూ ఎత్తడం లేదు. ✱

టీవీ!





# ఆత్మరక్షణ

(లైసెన్స్ అనవసరం)

50 షాట్స్ గల ఆటోమెటిక్ పిస్టోల్ మిమ్మల్ని దొంగలు మరియు క్రూర మృగముల బారి నుండి రక్షించును, పెద్ద శబ్దముతో యిది ప్రకాశవంతమైన జ్వాలని వెదజల్లును.




ఉచిత లెదర్ కేస్‌తో 200 షాట్లు కలిగిన అమెరికన్ మోడల్ బ్లాక్ కలర్ పిస్టోల్ వెల రు. 76/– మాత్రమే పోస్టేజి రు. 10–50 అదనం. అదనపు షాట్లు: నూటికి రు 5/– మీ చిరునామా ఇంగ్లీషు లేక హిందీలో రాయండి.

**MURPHY AGENCIES (A.T.)B.D. ESTATE, MALL ROAD, DELHI-7**




లింక్ లెబోరేటరీస్, జగదీష్ మార్కెట్ ఆబిడ్స్, హైదరాబాద్.